# హాజరులేని నౌకర్లు

కొంపల్లి బ్రహ్మానందం

"అమ్మాయ్, లక్ష్మీ!" అని పిల్చాడు దొడ్లో ఆడుకుంటూన్న కూతుర్ని తండ్రి సుందరయ్య.

గబగబా నీళ్ళ గదిలోకి వెళ్ళి శుభ్రంగా చేతులు కడుక్కొని పరికిణీతో తుడుచుకుని తండ్రిముందుకు వచ్చి, "ఎందుకునాన్నా! పిల్చావ్?" అంది లక్ష్మి.

"అబ్బెబ్బె! బట్టలనిండా ఆ ఎర్ర మట్టి ఏమిటిది?" అనడిగాడు తండ్రి.

"ఏమి లేదునాన్నా! మరీ...మరీ ......"

"తెలిసిందిలే. మట్టిలో ఆడి ఉంటావ్. ఇకనుంచి అలాఆడకేం?"

"ఆడనులే" అంటూ లక్ష్మి నవ్వుకుంటూ వెళ్ళిపోబోయింది. ఇంతలో సుందరయ్య, అపుడే వెళ్ళకు మరీ! అసలు నిన్ను పిల్చిన కారణం వేరే ఉంది. ఇలా రా," అన్నాడు.


లక్ష్మి ఎగురుకుంటూ వచ్చింది.

"మరీ-నేను-ఊరికి పోతున్నాను. ఇంట్లో అమ్మకు తోడుగా వుండి ధైర్యంగా ఉంటావా?" అని అడిగాడు కూతుర్ని.

"నిన్న వచ్చి అపుడే ఏవూరు పోతావ్ నాన్నా?"

"అర్జంటుగా ఈ రోజు కూడ పోవాల్సివచ్చింది తల్లీ! భయం లేకుండా ఉండు, సరేనా?"

"ఏమో నాకు భయంగా వుంది నాన్నా"





"ఏ వేళ్లు ..ఏ జేను, ఊ. ఊ నాలై మూడు!"
ఫోటో.
ఎన్. ప్రమీలా దేవి.

"వేషాలు వెయ్యకు. నాన్న గార్ని పోనియ్యి. నేను ఉన్నానుగా. ఫర్వాలేదు" అని ధైర్యం చెప్పిందితల్లి సత్యవతమ్మ.

"ధైర్యేసాహసేలక్ష్మీః" సరేనా? అన్నారు నాన్నగారు వెళ్లుతూ.

"సరేలే నాన్నా. భయం లేదులే. నువ్వుపో." అంది చిలిపిగా.

సుందరయ్య సూటుకేసు పట్టుకుని వెళ్లిపోయాడు లక్ష్మి మళ్ళీ గంతులేస్తూ దొడ్లో మట్టిదిబ్బ మీదికి పోయింది ఆడుకోటానికి.

కూతురిచేష్టలు చూస్తూ ఉత్త 'పిచ్చిపిల్ల' అనుకుంది తల్లి.

ఆ రాత్రి ఇంట్లో ఒంటరిగా తల్లీ కూతురూ పడుకున్నారు. పనిమనిషి ఆరోజు రాలేదు. ఇంటికంతటికి వాళ్ళిద్దరే ఒకరికొకరు ధైర్యంగా ఉందాం అంది. భయపడ్తూన్న కూతురికి ఎం 'నేపో తల్లి చెప్పగా చెప్పగా, కొంచెం ధైర్యంవచ్చింది

## హాజరులేని నౌకర్లు

"పిచ్చితల్లీ! "ధైర్యే సాహసే లక్ష్మీః" అన్నారు పెద్దలు. భయం లేదు. నేను రేపు రాత్రికల్లా వచ్చేస్తాను. అమ్మదగ్గర ఈ రాత్రికి పడుకో. భయం వుండదు."

"ఊఁ...ఊఁ..."

"ఏమిటే మూలుగుతున్నావ్?" అంటూ తల్లి ప్రవేశించింది.

"నేను వూరికి పోతే దానికి భయంగా వుంటుందట!"

"బాగుంది. అసలు భయం అంటే ఏమిటో చెప్పు లక్ష్మి. అది ఎలాగుంటుందో మేమూ చూస్తాము!"

లక్ష్మి నోరు తెరచుకుని ఆలోచిం దీ.



"నలభై మూడా? హా. హా హా"
ఫోటో.
ఎస్. దుర్గాకుమారి.



"అవ్వా! అవ్వా! నీ పళ్లేవి ?"
ఫోటో:
టి. పార్వతి
(విజయవాడ)

అయిఉంటుంది. ఎవరో ఇద్దరు వ్యక్తులు లోపలికి ప్రవేశించి ఆఫీసు గది తెరిచారు. ఆ చప్పుడుకి సత్యవతమ్మకు మెళకువ వచ్చింది. లోపల గుసగుసలాడటం విని తనూ ధైర్యంగా ఆగదిలోకి పోయింది. వాళ్ళిద్దర్నీ చూడగానే ఆమె భయపడి 'దొంగ,' 'దొంగ!' అని అరిచింది. కానీ మొదటిసారిఅరవగానే వాళ్ళిద్దర్లో ఒకడు ముందుకు వచ్చి "అరిచావంటే ఈ కత్తితో పొడుస్తాను జాగ్రత్త" అంటూ ఓ కత్తి ఎత్తాడు. సత్యవతమ్మ నోటంట మాట రాలేదు. అంగాగే స్తంభించి పోయి, గజగజ వణికిపోతున్నది.

ఈ చప్పుడుకు లక్ష్మికి కూడా మెళకువ వచ్చింది. 'కత్తి తీసుకుని పొడుస్తాను' అనే మాటలు విని భయపడింది. లేద్దామనుకుంది. కానీ లేవలేకపోయింది. దుప్పటి నిండా కప్పుకుని కళ్లు గట్టిగా మూసుకుని పడుకొంది. ఇంతట్లో మళ్ళీ మాటలు

(43-వ పేజీ చూడండి)

విజయవాడ (సత్యనారాయణపురం) మునిసిపల్ హైస్కూలులో పైతరగతుల విద్యార్థులకోసం ఇటీవల విశాలమైన 'హాబీ సెక్షన్' లో ఫొటోగ్రఫీ కూడా ప్రవేశపెట్టారు. ఆ స్కూలు విద్యార్థినులు నలుగురు తీసిన ఫొటోలను యీ సంచికలో ప్రచురిస్తున్నాము. —సం॥

ధైర్యానికి సంబంధించిన కథలు కొన్ని యధార్థమైనవీ, కొన్ని కల్పితమైనవీ చెప్పింది సత్యవతమ్మ. లక్ష్మి అన్నింటినీ నమ్మి ధైర్యంగా వుంది 'ఊ' కొట్టా రాత్రి పదిగంటలయిన తర్వాత నిద్రపోయింది. తర్వాత సత్యవతమ్మ లక్ష్మిపక్కలోనుండి తన పక్క-మీదకు వచ్చి పడుకుంది.

రాత్రి దాదాపు ఒంటిగంటపైన

"అడోళ్ళు గూడా ఫోటోలు తీస్తారు!"
ఫోటో
పి. సరోజనీదేవి.



(37 వ పేజీ తరువాయి)

వినిపించాయ్. "నీ మెళ్లోవి ఇస్తావా, మమ్మల్ని లాక్కోమంటావా?"

"నేను ఇవ్వను" అంటోంది తల్లి.

"ఊ! ఇవ్వవూ?" అంటూ గర్జిస్తున్నాడు దొంగ.

లక్ష్మికి భయం ఎక్కువయింది. దొంగలనుగురించి చాలా సార్లు విన్నది. ఇప్పుడు తనఇంటికి వచ్చిన వాళ్లు 'తప్పకుండా దొంగలే! లేకపోతే వాళ్లు అంత హుంకరించి అడగరు. తల్లి అపాయకరపరిస్థితిలో ఉన్నట్టు అప్పటికి లక్ష్మికి బోధపడింది. తను అలా పడుకునుంటే లాభంలేదు. 'ధైర్యేసాహసేలక్ష్మిః' అన్న తండ్రి మాటలు గుర్తొచ్చాయి. నిశ్శబ్దంగా లేచింది పక్కమీదినుంచి.

"దూరంగావుండు నేనేఇస్తాను" అంది తల్లి. మెళ్లోవున్న సొమ్ములు ఇచ్చింది. లక్ష్మి గోడచాటున వుండి చూస్తున్నది.

"ఇనపపెట్టెతాళాలు ఎక్కడున్నాయ్?"

తల్లి మాట్లాడలేదు.

"కదిలావా కాలుస్తాను! చెప్పు ఎక్కడున్నాయో?" అంటున్నాడు దొంగ.

"ఏమో! నాకు తెలీదు."

ఇంతలో రెండోవాడు "ఇదుగోరా బీరువాలో ఉన్నాయ్!" అంటూ తాళాలుతీసి చూపించాడు.

"నేను ఈమెదగ్గరుంటాను నువ్వుపోయి ఇనప్పెట్టెని తెరు" అన్నాడొకడు.

లక్ష్మికి ఏంచెయ్యాలో తోచలేదు. కొద్దిసేపు వుంటే వస్తువులు అన్నీ పోవడమేగాక తల్లికికూడ విపత్తు సంభవించేలాగుంది. బయటకుపోవటానికి వీలులేదు. ఎలాగో?

ఇంతలో మెరుపులామెరసింది ఓ ఆలోచన! ధైర్యం తెచ్చుకుంది. వాళ్లు చూడకుండాపక్కకిటికీదగ్గరకువెళ్లి, "ఒరేయ్ వెంకడూ, ఓరేయ్ వీరడూ దొంగలు ఆఫీసుగదిలో వున్నారు. అమ్మను మాట్లాడనివ్వటంలేదు. ఒకరు అటూ, ఒకరు ఇటూ రండి. దొంగలిద్దరూ చిక్కిపోతారు. త్వరగారండి" అని బిగ్గరగా అరిచేసింది.

ఈమాటలు వినేసరికి దొంగలిద్దరికీ తారెత్తింది. ఇద్దరూ హడలిపోయారు. 'చిక్కాంరా బాబూ' అనుకుంటూ ఎక్కడిసొమ్ములు అక్కడే వదిలేసి పలాయనం చిత్తగించారు.

తనప్లాను పనిచేసిందాలేదా అని, లక్ష్మి తొంగిచూసింది ఆఫీసుగదిలోకి. అప్పటికే అటువైపు తలుపు తెరుచుకుని జండా ఎత్తేశారు దొంగలు.

"ఎంతమంచిపనిచేశావే! చిన్నబిడ్డవయినా!" సమయానికి ఆదుకున్నావు, అంది సత్యవతమ్మ చేతులకు కట్టివున్న తాళ్లు విప్పుకుంటూ.

నిజానికి ఆ ఇంట్లో వాళ్ళిద్దరు తప్ప మరో నరమానవుడు లేడు. ఎవరో ఉన్నట్టుగా, లక్ష్మి ఆర్డరు జారీచేసేసరికి నౌకర్లు నిజంగా వస్తున్నట్లుభయపడి పారిపోయారు దొంగలు!

సత్యవతమ్మ కూతుర్ని ముద్దాడి, ఆరాత్రి పక్కింటి పార్వతమ్మగార్ని తోడు తెచ్చుకుని గడిపింది.

మరునాడు సుందరయ్య వచ్చాడు వూరినుంచి. వాకిట్లోనే ఎదురుపడి, "మన లక్ష్మి లేకుంటే ఈపాటికి ఏమయ్యేవాళ్లమో?" అంది సత్యవతమ్మ.

"ఏం? ఏంజరిగింది?" అని అడిగాడు సుందరయ్య గాభరాగా.

జరిగినదంతా పూసగుచ్చినట్లు చెప్పింది సత్యవతమ్మ.

"చిన్నదైనా నాకన్నా అదే ధైర్యంచూపింది లక్ష్మి!" అందితల్లి.

"'ధైర్యేసాహసేలక్ష్మిః' నాతల్లి ఎపుడూ ధైర్యవంతురాలే! బహుమానంగా రేపు కొత్తడ్రస్ కొంటాను" అన్నాడు సుందరయ్య.

లక్ష్మి ఆనందానికి అంతులేదు.

★

"మీకు మోటారుప్రమాదం జరిగి రెండు నెలలు దాటాయి కదా. ఇంకా ఆచేతికర్ర ఎందుకండీ ... వెళ్ళి డాక్టర్‌గార్ని అడగకూడదుటండీ - చేతిలో ఆకర్రె లేకుండా నడవవచ్చా అని"?

"ఇంకొక నెలరోజులు ఇలాగే నడవాలని వకీలుగారంటూన్నారే!"

—జి. వి. జి. కృష్ణ, మద్రాసు.

నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. &కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.